


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 1 ఏప్రిల్ 2025 6 పేజీలు






# భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా రంజాన్ వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలో , గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆనందో త్సాహల మధ్య రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలలో ఈద్ నమాజ్ ను ఆచరించారు. గత నెల రోజులపాటు పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించి అల్లాహ్ మెప్పు కోసం చివరి రోజైన శవ్వాల నెల మొదటి రోజును ఈద్-ఉల్-ఫితర్ పండగ రోజున ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. కుల మతాల కతీతంగా శాంతి సామరస్యం పరిఢవిల్లాలని ప్రతి మనిషి లోపల మానవత్వ బీజాలు జనజీవాలు పునర్జన్మ నివ్వాలని ఒక మనిషి సాటి మనిషి పట్ల ప్రేమ అనురాగం గౌరవం మర్యాద ఇచ్చిపుచ్చుకునేలా ప్రతి ఒక్కరికి జ్ఞానోదయం కలిగించాలని అల్లాహ్‌ను ముస్లింలు ప్రార్థించారు. ఈద్ ముబారక్ అంటూ ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకొని పరస్పరం పండుగ శుభా కాం క్షలు తెలుపుకున్నారు. పరమత సహనం పాటిస్తూ మనిషి మానవత్వ కోణంలో జీవించాలని శాంతి సందేశాన్ని ముస్లిం మత గురువులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులను ఈద్గాల వద్ద కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

(వివరాలు లోపలి పేజిల్లో)







### గ్రామ పంచాయతీ
# పాలనకు నిధుల గండం

## - పట్టించుకోని ప్రత్యేక అధికారులు

**సూర్య వేల్పూర్**

**సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటినుండి చిన్న గ్రామపంచాయతీల ఆర్థిక పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. సర్పంచుల పదవీకాలం పూర్తయిన నుంచి పల్లె పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామపంచాయతీల పాలనకు నిధుల గండం ఎదురైంది**

**- పంచాయతీ కార్యదర్శులపై భారం**

నిధులు లేక గ్రామపంచాయతీలు కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా చిన్న గ్రామపంచాయతీల ఆర్థిక పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. సర్పంచుల పదవీకాలం ముగినప్పటి నుంచి పల్లె పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ ఖాతాల్లో డబ్బులు లేక అనేక పనులకు ఆటంకం ఏర్పడుతోంది. నిధులు సకాలంలో రాకపోవడంతో ఆ భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోంది. ఫిబ్రవరి 2వ తేదీవరకు సర్పంచులు, పాలక వర్గాలకు బాధ్యత ఉండేది. గ్రామంలో ఏ పని కావాలన్నా సర్పంచులు ముందుగా వారి జేబులోంచి ఖర్చు చేసేవారు. తర్వాత బిల్లులు డ్రా చేసుకునేవారు. వారి పదవీకాలం ముగిసిన తర్వాత ఆ భారం పంచాయతీ (మిగతా 2లో)




### సోమవారంతో ముగిసిన
# ఎల్ఆర్ఎస్ రిబేట్ గడువు

**సూర్య - మోపాల్**




రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్లను క్రమబద్ధీకారించుకోవడానికి ఇచ్చిన రిబేట్ గడువు సోమ వారంతో ముగియనుంది. ఎల్ఆర్ఎస్ కింద నిర్ణిత రుసుము చెల్లించిన వారికి ప్లాట్లను క్రమబద్ధీకరించడంతో పాటు 25శాతం రాయతి ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. దింతో చాలా మంది దరఖాస్తుదారులు ఫీజు కట్టారు. అయితే రంజాన్ సందర్బంగా సెలవు ఉన్నా ఎల్ఆర్ఎస్ ఆఖరి రోజు (మిగతా 2లో)

# నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

మండల కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయంలో సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉగాది సందర్భంగా మండల కేంద్రంలోని నల్లపోచమ్మ ఆలయం వద్ద మూడు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ జాతర ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మండల కాంగ్రెస్ (మిగతా 2లో)



# గ్రామ పంచాయతీ పాలనకు నిధుల గండం

(మొదటి పేజి తరువాయి)

కార్యదర్శులపై పడింది. చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి కూడా డబ్బుల్లేని దుస్థితి నెలకొంది. వీధిదీపాల నిర్వహణ, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, పారిశుధ్య కార్మికులకు కొద్దిగా వేతనాలు సర్దుబాటు చేయడం, సింగిల్ ఫేజ్ మోటార్లకు ట్యాంకులు అమర్చడం వంటి పనులను కార్యదర్శులే సొంతంగా డబ్బులు ఖర్చు చేశారు. పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన తర్వాత పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేకా?ధికారులను నియమించింది. వీరు అప్పటికే వారి పనులు, బాధ్యతతో తీరికలేకుండా ఉంటుందన్నారు. ఇలాంటి సందర్భంలో వారికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఒక్కొక్కరికి రెండు, మూడు పంచాయతీల బా?ధ్యతలూ ఉన్నాయి. దీంతో వారు పంచాయతీల పాలన గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. కనీసం వారంలో ఒకసారి కూడా గ్రామాలకు రావడం లేదు. దీంతో కార్యదర్శులే ముఖ్యమైన పనులు, సంతకాల కోసం ప్రత్యేకాధికారుల వద్దకు వెళు తున్నారు.

**- పాలకవర్గాల ఎన్నికల తర్వాతే నిధులు**

పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ఆర్థిక సంఘాల నుంచి నిధులు విడుదలవుతాయి. జనాభా నిష్పత్తి ప్రకారం ఆయా గ్రామాలకు విడుదల చేస్తారు. 15వ ఆర్థిక సంఘం నిధులు ఏడాదికి నాలుగుమార్లు పంచాయతీలకు అందజేస్తున్నారు. ఇక రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రెండేళ్లుగా రావడం లేదు. నిధులు సక్రమంగా సకాలంలో రాకపోవడంతో అప్పటి పంచాయతీ పాలకవర్గాలే సొంతంగా జేబు నుంచి ఖర్చు చేశారు. కొందరు సర్పంచులు అప్పులు కూడా చేశారు. పదవీకాలం మరో ఆరునెలల్లో ముగుస్తుందన్న సమయం నుంచి సర్పంచులు కూడా డబ్బులు ఖర్చు చేయలేదు. అప్పటికే వారు ముందు ఖర్చుచేసిన డబ్బులు రావాల్సి ఉంది. ఒక్కో గ్రామపంచాయతీలో చేపట్టిన పనులకు తాజా మాజీ సర్పంచులకు రూ.20 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు రావాల్సి ఉన్నది. చేపట్టిన పనులకు తోడు ఎంబీ రికార్డులు చేసి నిధుల విడుదల కోసం ఎదురు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో రావని, మళ్లీ పంచాయతీల పాలకవర్గాలను ఎన్నుకొన్న తర్వాతే వస్తాయని పంచాయతీరాజ్ శాఖకు చెందిన అధికారులు చెబుతున్నారు.

**- వేతనాల కోసం పారిశుధ్య కార్మికుల తిప్పలు**

గ్రామపంచాయతీల్లో నిధుల్లేక చాలాచోట్ల సిబ్బందికి వేతనాలు చెల్లించడం లేదు. ఫలితంగా పారిశుధ్య కార్మికులు తిప్పలు పడుతున్నారు. గ్రామపంచాయతీల్లో ప్రతి 500 మంది జనాభాకు ఒక మల్టీపర్పస్ వర్కర్‌ను నియమించారు. వీరు విద్యుత్ లైట్లు, పారిశుధ్యం, మురుగు కాల్వల్లో పూడిక తొలగింపు, చెత్త ట్రాక్టర్ నడిపించడం, మంచినీటి సరఫరా వంటి పనులు చేయాల్సి ఉంటుంది. వీరికి గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు.

# కామారెడ్డి లో ఘనంగా రంజాన్ పండుగ

## - ప్రత్యేక ప్రార్థనలు(నమాజ్) లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వారి కుటుంబ సభ్యులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**





కామారెడ్డి జిల్లాలో రంజాన్ పండుగ ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈద్గా వద్ద ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ముస్లింల పర్వదినం రంజాన్ ప్రపంచవ్యాప్తంగా రంజాన్ సంబరాలు పేదలు ధనవంతులు అన్న సంబంధం లేకుండా అందరూ కలిసి కొత్త బట్టలు ధరించి విందులు, చేసుకుంటారు. దేశంలోని ప్రముఖ మసీదుల్లో ప్రార్థనలు చేసుకొని ఉపవాసాలు ముగిస్తున్న ముస్లింలు భక్తిప్రపత్తులతో పండగ జరుపుకుంటున్నారు. ప్రతి పండుగ వెనుకా పరమార్థం ఉంటుంది. చెడుపై మంచి సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడం, చరిత్ర గతి మార్చిన వీరులను స్మరించుకోవడం పర్వదినాల్లో సర్వసామాన్య అంశం. వీటితో పాటు మనిషికి క్రమశిక్షణ నేర్పి, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించే పండగలో రంజాన్ ఒకటి. ముస్లింలకు అతి పెద్ద పండగ ఇది. ఇస్లాం ధర్మానికి మూలమైన ఖురాన్ రంజాన్ నెలలో అవతరించింది.ఈ పండుగ వెనక మానసిక, శారీరక వికాసం వంటి మరెన్నో ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయి. నెలవంక దర్శనంతో మొదలై, మళ్లీ నెలవంక దర్శనంతోనే ముగిసే ఈ పర్వదినం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో అందరు కలిసిమెలిసి ఉండాలని అల్లాతో కోరుకున్నాను అన్నారు.మన సమాజంలో సామరస్యం,. కరుణ యొక్క స్ఫూర్తిని పెంపొందించాలని కోరుకుంటున్నాను... ప్రతి ఒక్కరి అద్భుతమైన ఆరోగ్యం, శ్రేయస్సు కోసం నేను ప్రార్థిస్తున్నాను అన్నారు. నా తరపు నుండి అందరికీ ఈద్ ముబారక్! తెలిపారు.అలాగే ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ ప్రభుత్వ అధికారులు షబ్బీర్ అలీ ని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా కార్యవర్గ సమావేశము

**సూర్య కామారెడ్డి టౌన్**

జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా చైర్మన్ మహిపాల్ ఆధ్వర్యంలో సోమవారం రోజునా జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో వివిధ మండలాల చైర్మన్ లను జనరల్ సెక్రటరీలను నియమిస్తూ వారికి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. అనంతరం ఎన్ హెచ్ ఆర్ సి సమావేశంలో ఎన్ హెచ్ ఆర్ సి విధి విధానాలు తెలుపుతూ ప్రజా సమస్యలపై అధికారుల వద్దకు చేరే విధంగా చూడాలని దొడ్డి దారిలో పనిచేస్తున్న అధికారులను ప్రశ్నించే విదంగా ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు పనిచేయాలని ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులకు సూచించారు ఎన్ హెచ్ ఆర్ సి ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు. గతంలో పనిచేయని మండల చైర్మన్ లను తీసి వేస్తూ వారి స్థానంలో నూతన చైర్మన్ లను నియమిస్తూ వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ వారికి నియక నియామక పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సందీప్, జనరల్ సెక్రెటరీ విజయభాస్కరరావు, నర్సింలు జాయింట్ సెక్రెటరీ రాజిరెడ్డి,కన్వీనర్ రవీందర్ రెడ్డి,మహిళా కన్వీనర్ తేజశ్రీ, మీడియా కన్వీనర్ నారాయణ, మండల చైర్మన్ సభ్యులు పాల్గొన్నారు.





## నాగిరెడ్డి పేటలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు.

### - మండలంలో ఘనంగా ఈద్ - ఉల్ - ఫీతర్

### - సామూహిక ప్రార్థనల్లో ముస్లింలు

**సూర్య నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డిపేట మండలంలో ముస్లీంలు సోమవారం ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ పండగ వేడుకలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకోన్నారు. మండలంలోని ముస్లీంలు ఉదయాన్నే వేకువజామున లేచి గుసుల్ స్నానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఈద్గాలకు వెళ్లి సామూహిక నమాజ్ ప్రార్ధనలు చేశారు. మండలంలోని నాగిరెడ్డిపేట, తాండూర్, ఆత్మకూర్, తదితర గ్రామాల్లోని ఈద్గాల్లో ముస్లింలు ఈద్ నమాజ్ ప్రార్ధనలు చేశారు. మండల కేంద్రంలోని ఈద్గాలో ఇమాం సూఫీ షా మొహ్మద్ షరీఫోద్దీన్ శత్తారి ఉల్ ఖాద్రీ నమాజ్ ప్రార్ధనలు చదివించారు. నమాజ్ ప్రార్ధనల అనంతరం ముస్లిం సోదరులు కుల మతాలకు అతీతంగా ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## సోమవారం తో ముగిసిన - ఎల్ఆర్ఎస్ రిబేట్ గడువు

(మొదటి పేజి తరువాయి)

కావడంతో రిజిస్టేషన్ కొరకు మీ సేవ కేంద్రాలు కోన సాగుతు న్నాయి.ఎల్ఆర్ఎస్ చివరి రోజు కావడంతో చాలా మంది దరఖాస్తుదారులు ఫీజు కట్టడానికి ప్రయత్నస్తున్నారు. అయితే సాంకేతిక సమస్యలతో వారు ఇబ్బంది పడుతున్నారు. పేమెంట్ చేసిన తర్వాత డాక్యుమెంట్స్ షార్ట్ ఫాల్ వస్తుండటంతో మీ సేవ కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు నిరీక్షిస్తున్నారు. మొబైల్ నెంబర్ అప్ డేట్ సమస్యతో పలువురు పేమెంట్ చేయలేకపోతున్నారు. దింతో గడువు పెంచాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

## నల్ల పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు.

(మొదటి పేజి తరువాయి)

పార్టీ నాయకులతో కలిసి నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నల్ల పోచమ్మ ఆలయం ఎదుట విద్యుత్తు లైట్ల సౌకర్యం సరిగా లేకపోవడంతో ఎమ్మెల్యే ఆలయం ఎదుట హైమాక్స్ లైట్లు ను ఏర్పాటు చేశారు. దీంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఆలయం ఎదుట సిసి రోడ్డు ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, నాయకులు రామచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇమామ్ , శ్రీరామ్ గౌడ్ ,నర్సింహా రెడ్డి, కిష్టయ్య, గులాం హుస్సేన్, ఎండి ఫారూఖ్, పర్వత్ రావు , సంతోష్,ఆలయ కమిటీ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి , కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజెసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య ఎల్లారెడ్డి**



రంజాన్ పండుగ సోమవారంను ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఇద్గా వద్ద పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు మత పెద్దల ఆదేశానుసారం ఈద్గా పై పెద్ద శ్యామియాణాలు ఏర్పాటు చేసి అక్కడ నమాజు చేశారు ఇద్గ ప్రాంతానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చేరుకొని ముస్లిం మత పెద్దలతో కలిసి వారికి ఈద్ ముబారక్ తెలియజేశారు అనంతరం ముస్లిం సోదరులకు కలిసి ఆలాయి, బాలాయి తీసుకున్నారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తో మాజీ సర్పంచ్ నునుగొండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాతకుల వినోద్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి ,మహమ్మద్ రఫీక్, షేక్ గయాజుద్దీన్ , అడ్వకేట్ నవీద్, గౌస్ ఆలీ కాముష్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## చెరువులో మునిగి చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడం చాలా బాధాకరం.అని ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు సోమ వారం ఎమ్మెల్యే మదన్మోహన్ వెంకటాపురం అగ్రహారం క చేరుకొని మృతి చెందిన కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. తల్లి మౌనికతో కలిసి ముగ్గురు పిల్లలు చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లారు అనంతరం పిల్లలు స్నానము చేసేందుకు చెరువులో దిగారు. చెరువు లోపలికి వెళ్తూ గుంతలో పడ్డారు ఆనీ గ్రామస్తులు రోదిస్తూ తెలియజేశారు ఎమ్మెల్యే మదన్మోహన్ ఇట్టి ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఒకే కుటుంబం నలుగురిని కోల్పోవడం అనేది అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చెరువుల్లో గుంతల్లు ఉన్న చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు చరవాణి ద్వారా తెలియచేసారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వీఆర్ఏ వారసులకు గ్రామ పరిపాలన అధికారి గా అవకాశం ఇవ్వాలి

## - ఇస్తారి గంగ మల్లు వీఆర్ఏ జేపీసీ రాష్ట్ర నాయకులు డిమాండ్

**సూర్య వేల్పూర్**

గత ప్రభుత్వం లో గ్రామ పరిపాలన సహాయకులు లు 84 రోజుల సుదీర్ఘ సమ్మె పోరాట ఫలితం జీవో నంబర్ 81&85 జూలై 2023 లో విడుదల చెయ్యడం జరిగింది. జీవో విడుదల అనంతరం గ్రామ రెవెన్యూ సహాయ కుల కు ప్రమోషన్లు కల్పించి విద్యార్హతల ప్రకారం రికార్డ్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తారని ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో అదే సమయంలోఎలక్షన్స్ రావడం అప్పుడున్న ప్రభుత్వం మారడం లాంటి పరిణామాలు జరిగి ప్రజా పాలనా అయినటు వంటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడం దరణిలో మార్పులు చేసి రెవిన్యూ వ్యవస్థ పటిష్ఠం చెయ్యాలని నిర్ణయం తీసుకుం టున్న సమయంలో 20 నెలలు గిచిపోతున్నాయి. అయినా చిరుద్యోగులైన గ్రామ రెవెన్యూ సహాయకులు 61 మంది పైన వారికి మాత్రం ఇంకా నియామక ఉత్తర్వులు పెండింగ్ లోనే ఉన్నాయి. జీవో 81/2023 మరియూ 85/2023 వచ్చి 20 నెలలు గడుస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్నాయి. ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 తర్వాత ఆర్డర్లు ఇస్తారని కోటి ఆశలతో ఎదురు చూస్తున్న 3797 కుటుంబాలు అలాగే ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉండాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉగాదికి గ్రామ పరిపాలన అధికారి గతంలో సర్దుబాటు చేసిన గ్రామ రెవెన్యూ అధికారి మరియ గ్రామ రెవెన్యూ సహాయకుల ల నుండి గూగుల్ ఫాం లో ఆప్షన్స్ తీసుకోవడం జరిగింది. అలాగే ఈ 3797 గ్రామ రెవెన్యూ సహాయకులు 61 మంది వారసుల వివరాలు కూడా ప్రభుత్వ సీసీఎల్ ఏ గారు 20 నెలల క్రితమే తీసుకున్నారు. కాబట్టి వీరికి కూడా పరిపాలనాధికారి లో అవకాశం కల్పించి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ వారసులు కూడా దాదాపు 10-12 సంవత్సరాలుగా వారి తల్లిదండ్రుల స్థానంలో అనధికారికంగా విధులు నిర్వహిస్తున్నారు. వీరికి అనుభవం కూడా ఉన్నందున వీరికి జీవో వచ్చిన సందర్భంలో కుటుంబ సభ్యుల నుంచి నో అబ్జెక్షన్ అడిగిన విషయంలో ప్రభుత్వ ఉద్యోగం అని ఆశతో కుటుంబ సభ్యులు వారికి ఉన్న ఆస్తుల్లో వాట వదులుకోవడం ఆస్తులు లేని వారు అప్పులు తెచ్చి ఇవ్వడం జరిగింది. ఆ కారణంగా మానసిక ఒత్తిడికి గురై ఇప్పటివరకు దాదాపు



70 మంది వారసులు చనిపోవడం అలాగే వయో భారం తో దాదాపు 400 వరకు 61 నిండి గ్రామ రెవెన్యూ సహాయకులు చనిపోవడం జరిగింది.ప్రభుత్వ జీవో నంబర్ 81& 85/2023 ప్రకారం వెళ్ళిన వారిన గ్రామ పరిపాలన అధికారిగా తీసుకుంటున్నారు కాబట్టి మిగిలిన 61 గ్రామ రెవెన్యూ వారసుల 3797 మందికి ఆర్డర్స్ పెండింగ్ ఉన్నాయి కాబట్టి ఆ పోస్టులు కూడా సూపర్ న్యూమరరీ అని క్రియేట్ చేశారు. ఆ ఖాళీ అయిన స్థానాల్లో గ్రామ రెవెన్యూ సహాయకులు 61 పైన ఉన్న వారసులను నియమించాలి అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జంగం అశోక్ సేవలు అభినంద నీయం

# జానకంపేటలో ఆయనకు ఘనంగా సన్మానం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జంగం అశోక్ గ్రామానికి అందించిన సేవలు అభినందనీ యమని గ్రామస్తులు పొగిడారు. 35 సంవత్స రాల పాటు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందించిన జంగం అశోక్ పదవీ విరమణ చేసిన సందర్భంగా సోమవారం జాన్కంపేట గ్రామంలో గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన స్నేహితులు గ్రామస్తులు మాట్లాడుతూ ఆయన గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. చదువుతోనే భవిష్యత్తు ఉంటుందని అందరూ చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని ఎల్లప్పుడూ గ్రామస్తుల అభివృద్ధి కోరుకున్నాడని పేర్కొన్నారు. స్నేహితులతో కలిసి గ్రామంలో ప్రగతి యువజన సంఘాన్ని స్థాపించి గ్రామంలో



అభివృద్ధి పనులకు నాంది పలికారని పేర్కొన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా గాని అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ముందు ఉండేవారన్నారు. గ్రామ విద్యార్థులను, తాను పనిచేసిన గ్రామాలలోని పాఠశాలల విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేశారన్నారు. చిన్న గ్రామమైన జన్కంపేట లో ఎంతోమంది ఉద్యోగాలు సాధించడానికి ప్రేరణగా నిలిచారన్నారు. అంతేగాక వేల్పూర్ మండలంలో చేపట్టిన బాల కార్మిక నిర్మూలన కార్యక్రమంలో తన వంతు పాత్ర పోషించి మండలంలో బాల కార్మికుల నిర్మూలించడానికి తోడ్పాటును అందించారు. పాత్రికేయుడుగా ఉపాధ్యాయుడుగా ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా ఉండిపోతాయన్నారు. అనంతరం ఆయనను గ్రామస్తులు పూలమాల శాలువా మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోయాదాద్రి భువనగిరి జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ జంగం అశ్విన్ కుమార్, స్థానిక మాజీ సర్పంచ్ సౌడ రమేష్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కొలిప్యాక శ్రీనివాసరెడ్డి, సాగునీటి సంఘం మాజీ చైర్మన్ సోమనరసింహారెడ్డి, స్నేహితులు సౌడ ప్రభాకర్ రావు, తలారి సుదర్శన్, ఉపాధ్యా యులు జూల దేవానంద్,సౌడ రవి, ఎడ్ల సీరిల్ రావు, జవ్వాజి శంకర్,సౌడ అరుణ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు

**సూర్య రెంజిల్**



మండలంలోని ఆయా గ్రామాలలో గల ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. చిన్న- పెద్ద, పేద-ధనిక అనే తారతమ్యం లేకుండా కొత్త బట్టలు ధరించి ఉదయాన్నే ఈద్గా ల వద్దకు వెళ్లి, ప్రత్యేకంగా ప్రార్థనాలను చేపట్టారు. మైనార్టీ ప్రముఖులైనటువంటి పెద్దలు సందేశాలను అందించారు. ప్రార్థన అనంతరం ప్రాంతమంతా సందడిగా మారింది. ఒకరికి ఒకరు అలింగణం చేసుకుంటూ రంజాన్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మైనార్టీ నాయకులు, మైనార్టీ సోదరులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శోభయాత్ర

**సూర్య ఏర్గట్ల**



నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ గిరిజన తండాలో తండావాసులు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మాలదారులు సేవాలాల్ మహారాజ్ శోభయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ తమ ఆరాధ్య దైవమైన సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ మాల వేసుకొని 41 రోజులు భక్తిశ్రద్ధలతో జగదాంబమాతను, సేవాలాల్ మహారాజును పూజించడం బోగ్ బండారు నిర్వహించడం తో పాటు సేవలాల్ మహారాజ్ శోభయాత్రను డప్పుల చప్పుల్లు, మేళ తాళాల మధ్య గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాస్, భూక్య హరి సింగ్, మలావత్ రాజేష్, బుక్య శివ, సతీష్ నాయక్, నితిన్ నాయక్, జీవన్ నాయక్, దేవేందర్ నాయక్, మలావత్ రవి, భూక్య తిరుపతి, మరియు తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**సూర్య నిజాంసాగం**



మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం ఓ కిరాణా షాపు వద్ద నిజాంసాగర్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివరాలను అడిగితే ఇవ్వవద్దు అన్నారు. గుర్తు తెలియని నెంబర్ నుండి కాల్ చేసి బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని ఎవరైనా అకౌంట్ నంబర్లు గాని ఏటీఎం కార్డు పిన్ నెంబర్లు గాని, ఓటీపీలను అడిగితే చెప్పవద్దు అని గ్రామస్తులకు సూచించారు. ఒకవేళ ఎవరైనా బ్యాంకు అకౌంట్ వివరాలను సైబర్ నేరగాళ్లకు తెలిపితే వారు మీ బ్యాంక్ అకౌంట్ లో నుండి డబ్బులను దోచేస్తారన్నారు, రోడ్డుపై నడుస్తూ ఉన్నప్పుడు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్ట్ ఇస్తాము బైకు ఎక్కండి అని చెబితే వారి వాహనాలు ఎక్కు వద్దని సూచించారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు గుర్తు తెలియని కొత్త నంబర్ నుండి తరచుగా ఫోన్ చేస్తుంటే ఆ నంబర్ను బ్లాక్ చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుళ్లు దశ్రు, శ్యామ్ లతోపాటు గ్రామ మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, కొత్త కాపు మోహన్ రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, సాలే గంగాధర్, రవీందర్ గౌడ్, కిషన్ గౌడ్, జంగం నాగరాజు, , ఉప్పరి విట్టల్, కాల్వగడ్డ గంగారాం, సతీష్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య లింగంపేట్**



రంజాన్ పర్వదినాన్ని పురిష్కరించుకుని లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామా లలో మండల కేంద్రంలో సోమవారం మైనార్టీ సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.41 రోజులపాటు ఉపవాస దీక్షలో ఉన్నా ముస్లిం సోదరులు ఆదివారం మండల కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలో గల ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.వీరి తో పాటు మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో మైనార్టీ సోదరులు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు.ఎలాంటి గొడవలకు తావివ్వకుండా లింగంపేట ఏ ఎస్సై ప్రకాష్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వర్గ వైషమ్యాలు తొలగించే రంజాన్ పండగ

**సూర్య మోర్తాడ్**



మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. అందరితో ఆధ్యాత్మికమైన చింతన కలిగించి, చిరు జీవితాన్ని ఆనందంతో నింపి, పుణ్య కార్యాల వైపు దృష్టి మరాల్చి, రంజాన్ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల ఈద్గావ్ వద్ద రంజాన్ పండగ ఉత్సవాలు జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు కొత్త బట్టలు ధరించి ఈద్గావ్ వద్దకు చేరుకొని సమిష్టిగా ప్రార్థనలు చేస్తారు. అనంతరం ఒకరికొకరు అలింగణం చేసుకొని ఈద్ ముబారక్ (శుభాకాంక్షలు ) చెప్పుకుంటారు. ముస్లిం సోదరులు తమ కుటుంబం కోసం, బంధుమిత్రుల కోసం, తమ దేశం కోసం, దేశ ప్రజల కోసం, ప్రత్యేకంగా ప్రార్థనలు చేస్తారు. అంతేకాకుండా సాయంత్రం పండుగకు ప్రత్యేకంగా తయారు చేసిన తీపి వంటకాలను తమ స్నేహితులైన హిందూ, క్రైస్తవ, సిక్కులకు స్నేహభావంతో తినిపిస్తూ వారితో పండగ ఆనందాన్ని పంచుకుంటారు. నెలరోజుల ఉపవాస ప్రభావం జీవితంలో మంచి ఫలితాలు ఇవ్వాలని కోరుకుంటారు. మళ్లీ వచ్చే రంజాన్ పండగ వరకు ఈ తీపి గుర్తులు, గుర్తుండే విధంగా వారి ప్రేమ అనురాగాలను స్నేహితులతో పంచుకుంటారు. ఇదిలా ఉండగా రంజాన్ పండగ సందర్భంగా ఈద్గావ్ వద్ద ఎస్సై విక్రం ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేశారు.రంజాన్ పండగ సందర్భంగా ప్రపంచం, తెలంగాణ రాష్ట్ర ప్రజలు, సుఖ సంతోషాలతో, సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

# పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలి

## - ముంబై క్రైస్తవ, అంబేడ్కరైట్ల డిమాండ్

**సూర్య వేల్పూర్**

ఇటీవల ఆంధ్రప్రదేశ్ పాదేరు పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ముంబైలోని క్రైస్తవ పెద్దలు, అంబేడ్కరైట్ సంఘాలు డిమాండ్ చేశాయి. ముంబై నుండి క్రైస్తవ పెద్దలు అంబేద్కర్ సంఘాల సభ్యులు సూర్య విలేకరి కి ఫోన్ చేసి తమ యొక్క డిమాండ్లను తెలియజేశారు. సోమవారం ముంబైలోని అంబేద్కర్ సమాధివున చైత్యభూమి వద్ద సంఘ సభ్యులతో కల్సి నిరసన వ్యక్తం చేశారు. సీనియర్ అంబేద్కరైట్ నేత వడ్డి సూర్యనారాయణ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అటుఆంధ్రా ఇటు కేంద్రంలో దేశవ్యాప్తంగా ఏదో



ఒకచోట మైనార్టీలపై ఇలాంటి దారుణాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. వివిధ మైనార్టీల మతాలపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు అనుకున్న స్థాయిలో స్పందించడం లేదని ప్రశ్నించారు. అయితే ఇప్పటికైనా ముంబై తెలుగు చర్చి పాస్టర్లు మౌనం పాటించకుండా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలని, బైబిల్ లో ప్రశ్నించాలనే గొప్ప సందేశాన్ని మర్చొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నిందితులకు శిక్ష పడేలా రాజ్యాంగబద్ధ పోరాటాలు చేయాలని అంబేద్కరేట్ల మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని సూర్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యువజన సంఘం (అంధేరి) నూతనంగా ఎన్నికైన కొత్త కమిటీ అధ్యక్షులు కొలాటి ప్రకాష్, ఉపాధ్యక్షులు కొల్లబత్తుల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కలిగితి తేజస్, కోశాధికారి మంద ప్రసాద్, పి.న్యూటన్ బాబు, క్రైస్తవ సంఘ పెద్దలు జాషువా బర్నబాస్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య- బిక్కనూర్**

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రజలందరూ ఉగాది రంజాన్ పండుగలను ఆనందంగా జరుపుకున్నారని, ప్రతి ఒక్కరూ



కలిసిమెలిసి ఉండి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ, పట్టణ పార్టీ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్,,పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాగా రెడ్డి, తాటిపాముల విజయ్ గౌడ్, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు ఉన్నారు

# 108 సిబ్బందికి ఎలక్ట్రానిక్ వస్తువుల వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం 108 సిబ్బందికి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పురం రాజమౌళి రైస్ కుక్కర్ తో పాటు సీలింగ్ ఫ్యాన్ ను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా పురం రాజమౌళి మాట్లాడుతూ ఆపత్కాలంలో 108 సిబ్బంది చేసే సేవలు మరువలేనివని, వారికి ఆస్పత్రిలో ఉన్న క్వార్టర్స్ లో వేసవిని దృష్టిలో ఉంచుకొని సీలింగ్ ఫ్యాన్ మరియు రైస్ కుక్కర్ లను అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తమ బాధలను గుర్తించి తనవంతుగా సహాయం చేసిన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పురం రాజమౌళికి 108 సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందూర్ తిరుమలలో - సాంస్కృతిక కార్యక్రమాలు

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ జిల్లా మోపాల్ మండల్, నర్సింగ్ పల్లి గ్రామములో గల ఇందూర్ తిరుమలలో ఉగాది సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య తరంగిని నృత్య అకాడమీ గురువులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి శిష్య బృందం వివిధ నృత్య రూపకాలను ప్రదర్శించారు. చిన్నారులను, గురువు శ్రీనివాసును ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ కుమారా చార్య స్వామి ఆశీర్వదిస్తూ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ సేవకులు నరాల సుధాకర్, నర్సారెడ్డి, భాస్కర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



# సిమెంటు రోడ్డు పనుల ప్రారంభం

**సూర్య వేల్పూర్**



మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో 15 లక్షల రూపాయల విలువగల సిమెంట్ రోడ్ల ఏర్పాటుకు ముత్యాల సునీల్ రెడ్డి నిధులు మంజూరు చేయించి నందున ఇట్టి పనులను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఏనుగు శ్రీధర్ రెడ్డి, పందెన శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు పాశం రమేష్, మహేష్, నేరెళ్ల రాజేశ్వర్, జాగిరియాల చరణ్, ఇట్టి పనులను ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మండల అధ్యక్షులు నర్సారెడ్డి అన్నారు అంక్సాపూర్ గ్రామానికి ఇట్టి నిధులను మంజూరు చేయించిన కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డికి గ్రామాభివృద్ధి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య - బాన్సువాడ**



రంజాన్ పర్వదిన వేడుకలను బాన్సువాడ నియోజకవర్గంలోని మండలాలు,గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. మత గురువులు ప్రత్యేక బోధనలు చేశారు. పరస్పర ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బాన్సువాడ పట్నంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాసుల బాలరాజ్ తదితర ప్రజాప్రతినిధులు రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మాజీ సర్పంచులు, మాజీ జెడ్పీటీసి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పండుగ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాన్సువాడ మండలం కోనాపూర్ మాజీ సర్పంచ్ వెంకటరమణ రావు దేశముఖ్, నసుల్లాబాద్ మాజీ సర్పంచ్ అరిగే సాయిలు, మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ తదితరులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి వారితోపాటు పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ముస్లింల పవిత్ర పండుగ అయిన రంజాన్ వేడుకల్లో హిందువులు పాల్గొని మతసామరస్యాన్ని చాటిచెప్పారు.

# నల్ల రిబ్బన్ ధరించి ముస్లింల నిరసన

**సూర్య ఏర్గట్ల**



నిజాంబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని నాగేంద్ర నగర్, గుమ్మిరాల గ్రామంలో ముస్లింలు వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా తమ చేతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని ఈద్-ఉల్-ఫితర్ పండుగను నిర్వహించుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు 2024 పార్లమెంట్లో ప్రవేశపెడుతున్న నేపథ్యంలో బిల్లును అడ్డుకోవాలని అది ఆమోదం పొందితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లును రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముంబాజిపేట్ గ్రామానికి చెందిన మంజ సర్దార్ కి సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు.గ్రామానికి చెందిన మంజ అనుబాయ్ ఆరోగ్యశ్రీ ఆస్పత్రిలో చూపించు కోవడంతో అట్టి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకొంది. 27 వేల రూపాయలు మంజూరు కాగ చెక్కును బాధితురాలు భర్తకి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాను సారం అందజేయడం జరిగిందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సభావాత్ రవి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రకాష్, మహేందర్, పూజారి వెంకటరామ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేసియా

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని హాసాకొ త్తూర్ గ్రామానికి చెందిన పాలేపు లింగన్న దురదృష్టవశాత్తు బహ్రెయిన్ అరబ్ దేశంలో మరణించాడు. వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎక్స్‌గ్రేసియా ఆర్థిక సహాయ నిధుల నుంచి రూ. 5 లక్షల ను బాధితుడి కూతురు పునా ఖాతాలోకి జమ చేశారని పునా తెలపడం జరిగింది. ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం కి రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి మరియు రాష్ట్ర కో ఆపరేటివ్ సొసైటీ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానల మోహన్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు కోమలంచలో కుస్తీ పోటీలు

**సూర్య నిజాంసాగర్**

మహమ్మద్ నగర్ మండలంలోని కోమలంచ గ్రామంలో నేడు మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఉమ్మడి నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల్లో మొదటగా కుస్తీ పోటీలు కోమలంచ గ్రామం నుండి ప్రారంభం కానున్నాయి.

### ఘనంగా రంజాన్ పండగ వేడుకలు

# ఈద్గాల్లో ఈదుల్ ఫితర్ ప్రార్థనలు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ముస్లింలు రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాల వద్ద ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ప్రార్థనలు చేశారు ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి ఆదివారం సాయంత్రం చంద్రవంక కనబడడంతో సోమవారం రోజు రంజాన్ పండుగను జరుపుకున్నారు. ముస్లింలకు రంజాన్ నెల పవిత్రమైన నెల. ఈ నెలలో ముస్లిం లు వారికున్న ఆదాయంలో నుండి పేదలకు దానధర్మాలు చేస్తారు. ఈద్గాల్లో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ సోదరులు సైతం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ అలింగణం చేసుకున్నారు మండలంలోని ఈద్గాల వద్ద నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహించారు.

# పెద్ద కొడపగల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా పెద్దకడపగల్ మండల కేంద్రంలో రంజాన్ పర్వదిన సందర్భంగా సోమవారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మస్జిద్లో భాగంగా సేవలందించిన సభ్యులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు రంజాన్ పర్వదిన సందర్భంగా కఠిన ఉపవాస దీక్షలు చేసిన అనంతరం జరుపుకునే పండుగను రంజాన్ అంటారు ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు ముస్లింలు రంజాన్ మాసంతం కఠోరమైన ఉపవాస దీక్షలతో సంవత్సరమంతా ఏ దానాలు చేయకపోయినా రంజాన్ మాసంలో మాత్రం ముస్లిం సోదరులు తప్పకుండా తన ధర్మాలు చేస్తారు అనారోగ్యంతో ఉన్నవారు కాకుండా వృద్ధులు పిల్లలు తప్ప అందరూ ఉపవాస దీక్షలు చేపడతారు రంజాన్ పర్వదినం పురస్కరించుకొని తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని అభినందనీయమని మతస మత సామరస్యానికి ప్రతీకగా ఐక్యమత్యం సోదర భావం విలసిల్లెల రంజాన్ మాసం దైవభీతి దేవుడి పట్ల నమ్మకం మొదలైన మహత్తర సుగుణాలకు రంజాన్ నెల మాసంతం ఉపవాస దీక్ష లు పాటించేవారు. అబద్ధం ఆడకుండా పరానిందకు పాల్పడకుండా విగ్రహంతో ఉంటూ మాసాంతం దైవచింతనలో గడుపుతూ ఉంటారు ఈదుల్ ఫితర్ పురస్కరించుకొని నమాజ్ లో ఇమామ్ మోసంతో సహా కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఇయాజుద్దీన్ షేక్ మహమ్మద్ సయ్యద్ ఫిరోజ్ షా షేక్ రషీద్ షేక్ ఖాసీం జాఫర్న రోజ్ మద్దూం యాకూబ్ హైమద్ షా ఎండి గౌస్ ఎండి మహమ్మద్ కమిటీ సభ్యులు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ అనంతరం

# కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి

**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న పి. భూమయ్య ఎస్సైని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో భూమయ్య దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, కామారెడ్డి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘ విద్రోహశక్తులతో పోరాటంలో తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1989వ సంవత్సరంలో భూమయ్య పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి రివార్డ్ లతో గౌరవించింది. ఎస్సై భూమయ్య చివరగా జిల్లా ఎస్పీ మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్బి ఇన్స్పెక్టర్ శ్రీ తిరుపతయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ గారు, భూమయ్య గారి కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# వెంకటాపూర్ అగ్రహారం గ్రామంలో విషాదం

**- భావోద్వేగానికి గురైన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

**-కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు**

**సూర్య ఎల్లారెడ్డి**



ప్రమాదవశాత్తు ముగ్గురు పిల్లల తో పాటు మహిళ చెరువులో పడి మృతి చెందిన ఘటన తనని ఎంతగానో కలచి వేసిందని, భావోద్వేగానికి గురైన ,మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సోమవారం కన్నీరు పెట్టుకున్నారు, అనంతరం ఆ కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కుడుముల సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ గారి దృష్టికి తీసుకెళ్లి మృతుల కుటుంబానికి అన్ని విధాలుగా ఆసరాగా ఉంటామని భరోసానిచ్చారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి, భిక్కనూర్ సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సామెల్ తో పాటుసీనియర్ నాయకులు, మరియు గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# భక్తి శ్రద్దలతో ఈద్-ఉల్-ఫితర్

**సూర్య బోధన్**



సాలూరలో సోమవారం ముస్లిం సోదరులు చిన్న పెద్ద కలిసి ఈద్గాలో నమాజ్ చేసి ఒకరినొకరు ఈద్ ముబారక్ అని శుభాకాంక్షలు తెలుపు కున్నారు. దేశంలోని అందరూ శాంతి సౌభాగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక దువా నిర్వహించారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ కోసం ఆడవాళ్లకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.

# ముంబాజిపేట్ కుస్తీ వీరుడు సిద్దాపూర్ గోపాల్

**సూర్య లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ముంబాజీపేట్ గ్రామంలో సోమవారం కుస్తీ పోటీలను నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా కొనసాగాయి. బాన్సువాడ మండలంలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన గోపాల్ కుస్తీ పోటీలో విజేతగా నిలిచాడు. రెండో విజేతగా బీర్కూరు మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గెలుపొందారు. వీరికి ముంబాజిపేట్ గ్రామ పెద్దలు కడియం ప్రథమ బహుమతి, 1000 రూపాయలు ద్వితీయ బహుమతిని విజేతలకు అందజేశారు. విజేతలకు బహుపదులు అందజేసిన గ్రామ పెద్దలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం కిష్టయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరత్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, గ్రామ పెద్దలు కోరి పెద్ద నారాయణ, గ్రామ అధ్యక్షుడు బోయిని రాములు, గ్రామస్తులు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రథమ స్థానం...

**సూర్య భీమ్‌గల్**



15వ ఆర్థిక సంఘం 2025-26 సంవత్సరానికి నిధులు పొందడానికి జిల్లాలో అర్హత సాధించిన మొదటి మున్సిపాలిటీగా భీమ్‌గల్ నిలిచిందనీ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపారు. ఆస్తి పన్ను లక్ష్యంపై 12.09% అధికంగా వసూలు చేయడం మూలంగా GSDP ప్రకారం 15 FC ఫైనాన్స్ నిధులు రావడానికి లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. గత సంవత్సరం 2023-2024 ఆర్థిక సంవత్సరం 69% వసూలు చేయగా ప్రస్తుత సంవత్సరం 77% వసూలు చేయడానికి కృషి చేసిన ఆఫీస్ సిబ్బందికి మరియు వార్డ్ ఆఫీసర్లకు, బిల్ కలెక్టర్లకు, ఆస్తిపన్ను చెల్లించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బేడ బుడగ జంగం బోర్డ్ ఆవిష్కరణ

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడ గ్రామంలో సోమవారం రోజున బేడ బుడగ జంగం బోర్డు ఆవిష్కరణ ప్రారంభోత్సవం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులుబీ విభూది సాయిలు, ప్రధాన సలహాదారులు: సిరిగిరి తిరుపతి, జిల్లా అధ్యక్షులు: కొండపల్లి సాయిలు, ప్రధాన కార్యదర్శి :సంకు పోచయ్య, జిల్లా ఉపాధ్యక్షులు: ఆనరాశి గిర్ని వెంకట్, 57 ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు: పస్తం పరుశురాం,మరియు కోశాధికారి పొన్నకంటి నారాయణ,మరియు పొన్నకంటి రాజు ,కోదండ సుమన్ ,కోదండ క్రాంతి, టేకి హనుమంతు, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు:డేవిడ్, మరియు బేడ బుడగ జంగం కులస్తులు పాల్గొని కులం సంఘం బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముస్లింల నివాసలకి వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మదన్మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డిలో ఘనంగా రంజాన్ వేడుకలు ను..ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే మదన్ హన్.. జరుపుకున్నారు ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు ఆహ్వానం మేరకు పలువురు మైనార్టీ నాయకుల ఇళ్లలోకి వెళ్లి వాళ్లను ఆలింగనం చేసుకుని వారు ఇచ్చిన ఆతిథ్యాన్ని తన కార్యకర్తలతో ఆరగించారు ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ముస్లిం మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు మదన్ మోహన్ అనంతరం మైనార్టీ సోదరులతో ముచ్చటించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ నునుగొండ శ్రీనివాస్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు కురుమ సాయిబాబా, పాటకుల వినోద్ గౌడ్, గాదే తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల శంకర్ నేత, మరి మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా రంజాన్ పండుగను నిర్వహించారు. సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ముందున గల ఈద్గా పై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఈ ప్రార్థనలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు షబ్బీర్ అలీని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక స్వీట్లను శీర్కుర్మా సేవించారు. అనంతరం ఆయా సంఘాలకు చెందిన ముస్లిం సోదరులు జిల్లా కలెక్టర్ ఎస్పీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గిరిజన తండాలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ శోభయాత్ర

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ గిరిజన తండాలో తండావాసులు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ మాలదారులు సేవాలాల్ మహారాజ్ శోభయాత్ర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ తమ ఆరాధ్య దైవమైన సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ మాల వేసుకొని 41 రోజులు భక్తిశ్రద్ధలతో జగదాంబమాతను, సేవాలాల్ మహారాజును పూజించడం బోగ్ బండారు నిర్వహించడం తో పాటు సేవలాల్ మహారాజ్ శోభయాత్రను డప్పుల చప్పుల్లు, మేళ తాళాల మధ్య గ్రామంలో ఘనంగా నిర్వహించుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్య శ్రీనివాస్, భూక్య హరి సింగ్, మలావత్ రాజేష్, బుక్య శివ, సతీష్ నాయక్, నితిన్ నాయక్, జీవన్ నాయక్, దేవేందర్ నాయక్, మలావత్ రవి, భూక్య తిరుపతి, మరియు తండావాసులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోంది

- బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వెల్లడి
- ఏప్రిల్ 2 నుండి బాల్కొండ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పర్యటన
- జై బాపు..జై భీమ్..జై సంవిదాన్ కార్యక్రమాల నిర్వహణ
- పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పిలుపుమేరకు కార్యక్రమాలు

**సూర్య మోర్తాడ్**

గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి భారత రాజ్యాంగాన్ని అవమానిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని, బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఈ మేరకు మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 2 నుండి బాల్కొండ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పర్యటించ నున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమాల నిర్వహణపై వివరించారు. పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పిలుపుమేరకు నియోజకవర్గ పరిధి గ్రామ గ్రామాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ, పరిపాలన చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం వ్యవస్థలను నాశనం చేస్తుందన్నారు. వారి ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. దేశ ప్రజలకు సమానమైన హక్కులు, సమన్యాయం, కల్పించాల్సిన కేంద్ర



ప్రభుత్వ పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి బిజెపి పాలకుల తీరు తెన్నులు పరిశీలిస్తే తీవ్ర ఆక్షేపణీయంగా ఉన్నాయన్నారు. మత స్వేచ్ఛను సైతం కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజలు ఇలా అన్నింటిపై ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని మనమే కాపాడుకోవా ల్సిన అవసరం, బాధ్యత, ప్రతి భారతీయుని పై ఉందన్నారు. రాజ్యాంగాన్ని రచించి, ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. అందుకోసమే జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ నినాదాలతో కూడిన ఉద్యమ కార్యాచరణ ఏఐసీసీ అగ్రనాయకత్వం రూపొం దించడం జరిగిందన్నారు. 30 రాష్ట్రాలు, 7 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5 లక్షల 97 వేల 6 వందల 8 గ్రామాల్లో మరియు 7 వేల 9 వందల 33 పట్టణాల్లోని భారతీయులను ఏకం చేయడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగంగా, తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లాలోని బాల్కొండ నియోజక వర్గంలో తొలిసారిగా ఈ కార్యక్రమాలు చేపట్టు తున్నట్లు స్పష్టం చేశారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలు నిర్వహించి, ప్రజలను చైతన్య పరిచే బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కిసాన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు, మాజీ సర్పం చులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిగుబడి రాక పంట ఎండి రైతు ఆత్మహత్య

**సూర్య రాజంపేట**



రాజంపేట వేసిన పంటకు దిగుబడి రాక మరోవైపు పంట ఎండిపోవడంతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజంపేట మండలం పొందుర్తి గ్రామంలో చోటుచేసు కుంది. స్థానిక ఎస్సై పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం పొందుర్తి గ్రామానికి చెందిన తిరుగుడు స్వామి (36) పొందుర్తి గ్రామ శివారులో తనకున్న రెండు ఎకరాల పంట పొలంలో దిగుబడి రాక నీరు లేక పంట ఎండిపోయింది. దీంతో మనస్థాపానికి గురై సోమవారం ఉదయం ఇంటి ముందు గల హాలులో లుంగీతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య పోచవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని మృతుడికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వర్గ వైషమ్యాలు తొలగించే రంజాన్ పండగ

**సూర్య మోర్తాడ్**

మానవుల మధ్య నెలకొన్న వర్గ వైషమ్యాలు తొలగించే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. అందరితో ఆధ్యాత్మికమైన చింతన కలిగించి, చిరు జీవితాన్ని ఆనందంతో నింపి, పుణ్య కార్యాల వైపు దృష్టి మరల్చి, రంజాన్ పండుగను పేద, ధనిక తేడా లేకుండా అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని గ్రామ శివారులో గల ఈద్గావ్ వద్ద రంజాన్ పండగ ఉత్సవాలు జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు కొత్త బట్టలు ధరించి ఈద్గావ్ వద్దకు చేరుకొని సమిష్టిగా ప్రార్థనలు చేస్తారు. అనంతరం ఒకరికొకరు అలింగణం చేసుకొని ఈద్ ముబారక్ (శుభాకాంక్షలు ) చెప్పుకుంటారు. ముస్లిం సోదరులు తమ కుటుంబం కోసం, బంధుమిత్రుల కోసం, తమ దేశం కోసం, దేశ ప్రజల కోసం, ప్రత్యేకంగా ప్రార్థనలు చేస్తారు. అంతేకాకుండా సాయంత్రం పండుగకు ప్రత్యేకంగా తయారు చేసిన తీపి వంటకాలను తమ స్నేహితులైన హిందూ, క్రైస్తవ, సిక్కులకు స్నేహభావంతో తినిపిస్తూ వారితో పండగ ఆనందాన్ని పంచుకుంటారు. నెలరోజుల ఉపవాస ప్రభావం జీవితంలో మంచి ఫలితాలు ఇవ్వాలని కోరుకుంటారు. మళ్లీ వచ్చే రంజాన్ పండగ వరకు ఈ తీపి గుర్తులు, గుర్తుండే విధంగా వారి ప్రేమ అనురాగాలను స్నేహితులతో పంచుకుంటారు. ఇదిలా ఉండగా రంజాన్ పండగ సందర్భంగా ఈద్గావ్ వద్ద ఎస్సై విక్రం ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేశారు.రంజాన్ పండగ సందర్భంగా ప్రపంచం, తెలంగాణ రాష్ట్ర ప్రజలు, సుఖ సంతోషాలతో, సంతోషంగా, సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

## ఘనంగా ప్రారంభమైన మహోత్సవం

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజిలి గ్రామంలో శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయ సమేత ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్స వాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా విగ్రహాల ఊరేగింపు,అగ్ని ప్రతిష్ఠ,గణపతి హవనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు గోపు రంజిత్, గ్రామ ప్రజలు,మహిళలు, యువకులు,పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**సూర్య నిజాంసాగం**

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం ఓ కిరాణా షాపు వద్ద నిజాంసాగర్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు ఖాతాలకు సంబంధించిన వివరాలను అడిగితే ఇవ్వవద్దు అన్నారు. గుర్తు తెలియని నెంబర్ నుండి కాల్ చేసి బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని ఎవరైనా అకౌంట్ నంబర్లు గాని ఏటీఎం కార్డు పిన్ నెంబర్లు గాని, ఓటీపీలను అడిగితే చెప్పవద్దు అని గ్రామస్తులకు సూచించారు. ఒకవేళ ఎవరైనా బ్యాంకు అకౌంట్ వివరాలను సైబర్ నేరగాళ్లకు తెలిపితే వారు మీ బ్యాంక్ అకౌంట్ లో నుండి డబ్బులను దోచేస్తారన్నారు, రోడ్డుపై నడుస్తూ ఉన్నప్పుడు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు లిఫ్ట్ ఇస్తాము బైకు ఎక్కండి అని చెబితే వారి వాహనాలు ఎక్కు వద్దని సూచించారు. ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు గుర్తు తెలియని కొత్త నంబర్ నుండి తరచుగా ఫోన్ చేస్తుంటే ఆ నంబర్ను బ్లాక్ చేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుళ్లు దత్తు, శ్యామ్ లతోపాటు గ్రామ మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, కొత్త కాపు మోహన్ రెడ్డి, గాండ్ల శ్రీనివాస్, సాలె గంగాధర్, రవీందర్ గౌడ్, కిషన్ గౌడ్, జంగం నాగరాజు, , ఉప్పరి విట్టల్, కాల్వగడ్డ గంగారాం, సతీష్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య,లింగంపేట్**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామా లలో మండల కేంద్రంలో సోమవారం మైనార్టీ సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.41 రోజులపాటు ఉపవాస దీక్షలో ఉన్నా ముస్లిం సోదరులు ఆదివారం మండల కేంద్రంలోని పెద్ద వాగు సమీపంలో గల ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## అమీనాపూర్‌లో సిసి రోడ్డు పనుల ప్రారంభం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామంలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధుల ద్వారా మంజూ రైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ కాంగ్రె స్ పార్టీ నాయకులు, సోమవారం ప్రారంభోత్స వం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు.నిధులు మంజూరు చేయించిన బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ఆలాగే మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సభ్యులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేంపల్లి ఇంద్ర గౌడ్, వేంపల్లి లింగా గౌడ్, దేవల నవీన్, కిరణ్ గౌడ్, ఎల్కపల్లి మహేందర్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

**సూర్య వేల్పూర్**



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు భారత రత్న బిరుదు ఇచ్చిన రోజు నేటికీ 35 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రామన్నపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం అంబేద్కర్ గారికి తేదీ 31.03.1990 రోజున భారతరత్న బిరుదు ప్రదానం చేయడం దేశ ప్రజలకు అందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు జాంబవ చమార్, ఉపాధ్యక్షులు డి ప్రవీణ్, బి శివ, కోశాధికారి పి సన్నీ, ఇట్లు షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సిద్ది రామేశ్వర ఆలయంలో సామూహిక అర్చనలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీసిద్ది రామేశ్వర ఆలయంలో సోమవారం సామూహిక అర్చనలు నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామాభి వృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి కుటుంబ సభ్యులు అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలం నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

## మండల కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో సోమవారం రంజాన్ పర్వది నాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగ నిర్వహించాలని మత పెద్దలు నిర్ణయిం చడంతో ఉదయమే స్థానిక ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెలరోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు తమ దీక్షలను విరమించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు ఈద్గా వద్దకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీద్ కమిటీ సభ్యులు సిరాజుద్దీన్, అక్తర్ పాషా, షఫీ, సాజిద్, నజీర్, మౌలానా, జహంగీర్, షాబుద్దీన్, బషీర్ పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముప్కాల్‌లో సేమియా పంపిణి

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



రంజాన్ పండుగ సందర్భంగా ముప్కాల్ గ్రామానికి చెందిన షకీల్ చికెన్ సెంటర్ సేమి యాను పంపిణీ చేయడం జరిగింది. మత సమరస్యానికి ప్రతీకగాపంపిణి చెయ్యడం హిందూ బంధువులు సంతోషం వ్యక్తం చేసారు సెమియాను పంపిణీ చేస్తున్న ఎస్సై రజనీకాంత్, మాజీ సర్పంచ్ దాసరి నర్సింగ్ దాస్,తదితరులు పాల్గొన్నారు.